
శివ
అభిషేకాలు
పూజలు
ధూపములు
మైథిలీ వెంకటేశ్వరరావు



# శివ అభిషేకాలు పూజలు ధూపములు

మైథిలీ వెంకటేశ్వరరావు

కాపీరైట్: గూటూరి వెంకటేశ్వరరావు

(మైథిలీ వెంకటేశ్వరరావు)

ప్రథమ ముద్రణ: **2012**

వెల: **116/-**

# శివ అభిషేకాలు పూజలు ధూపములు

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం।**

**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥**

## శివ.. శివా...

'శివ' అంటే మహేశ్వరుడు. 'శివా' అంటే అమ్మవారి పేరు. అయ్యవారిదే అమ్మవారి పేరు. అమ్మవారి పేరే అయ్యవారి పేరు. 'శివ.. శివా' అని భక్తితో ధ్యానిస్తే అర్ధనారీశ్వరులకు మహా పూజను చేసిన ఫలం కలుగుతుంది.

## వివాహం జరగటానికి గోరింటాకు ఆకులతో అభిషేకం

అమ్మవారికి పౌర్ణమిరోజున గోరింటాకు ఆకులతో అభిషేకం చేయించి ఆ ఆకులను కన్యామణులకి మహాప్రసాదంగా పంచిపెడితే అతి త్వరగా మంచి సంబంధం వచ్చి వివాహం జరిగి ఆ దంపతులు అన్యోన్యంగా వుంటారు. ఈ గోరింటాకు ఆకులతో అభిషేకాల్ని వివాహం అయిన స్త్రీ చేయిస్తే సౌభాగ్య సిద్ధి కలిగి మంగళకరమవుతుంది. తమిళులు ఎక్కువగా ఈ మహాభిషేకాన్ని చేయించి అమ్మలగన్నమ్మ అనుగ్రహానికి పాత్రులవుతారు.

## అత్తింట్లో కూతురి సుఖశాంతుల కోసం బంగారం, వెండి, నవరత్నాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన అభిషేకం

శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వరస్వామికి బంగారం, వెండి, నవరత్నాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన కలశాల్లోని నీటితో అభిషేకం చేయిస్తే, అత్తింట్లో ఎలాంటి చీకూ చింతలు లేకుండా సమస్యలూ, బాధలూ మంత్రం వేసినట్లు, కడిగేసినట్లు పోతాయి. అల్లుడికి ఆర్థిక సమస్యలు తీరుతాయి. అభిషేకానికి వాడే జలం బావుల ద్వారా మాత్రమే అప్పటికప్పుడు గ్రహించాలి. శక్తి వున్న వారు 108 కలశాలతో అభిషేకం చేయిస్తే మహా యోగం పడుతుంది. ఆది, సోమవారాల్లో చేయిస్తే రెట్టింపు ఫలితం కలుగుతుంది.

**క్షీరసాగరంలో జన్మించినవి తమలపాకులు. అందుకే అవి తీసుకునే పద్ధతిలో తీసుకుంటే అమృతమంత పుష్టినీ, శక్తినీ ఇస్తాయి.**

## విభూతిరేఖలు ధరించి శివారాధన చేయాలి

శివలింగానికి నమస్కరించటమంటే సృష్టిలోని ప్రతి పదార్థానికి నమస్కరించిన ఫలమేనని యజుర్వేదం శెలవిస్తోంది. అలాగే మూడు విభూతి రేఖలు ధరించి శివారాధన చేస్తేనే తత్ఫలితం ఇస్తాడు స్వామి. సూర్యదేవునికి నమస్కారాలు... విష్ణువుకి అలంకారాలు.. శివుని అభిషేకాలు మహా ఫలాన్ని ఇస్తాయని కూడా యజుర్వేదం శెలవిస్తోంది. సూర్యోదయ సమయాన సూర్యునికి కనులు మూసుకొని నమస్కరిస్తే శివ దర్శన భాగ్యంతో పాటు కంటికి సంబంధించిన అనేక వ్యాధులు కూడా సూర్యభగవానుడు నయం చేస్తాడు.

## పౌర్ణమినాడు కృత్తికానక్షత్రం వుండటం వల్ల కార్తీక మాసమని పేరు. హరునికి, హరికి పుట్టిన అయ్యప్పకి కూడా అత్యంత ప్రీతికరమాసం కార్తీకమాసం

## నిత్య, పక్ష, మాస, మహా శివరాత్రులు

పరమశివుడు మాఘమాస బహుళ చతుర్దశినాడు కోటి సూర్యుల కాంతితో శివలింగ రూపంతో ఆవిర్భవించాడు. ఆ రోజే మహా శివరాత్రి. ఆ రోజు ఆచరించిన వ్రత, పూజ, దాన, అభిషేకాల ఫలం వల్ల అనంతమైన పుణ్యం కలుగుతుంది. ప్రతిరోజూ రాత్రి శివుడ్ని ఆరాధించితే నిత్య శివరాత్రి. ప్రతినెలా చతుర్దశి నాడు ఆచరించిన పక్ష శివరాత్రి. ఇవన్నీ చేయకపోయినా, ఆ ఫలం ఒక్క శివరాత్రి అనగా శివదేవునికి ప్రీతికరమైన మహా శివరాత్రి చేస్తే సంవత్సరం పొడవునా మహా శివుడ్ని సేవించిన ఫలం కలుగుతుంది.

## శివరాత్రినాడు నాలుగు జాముల్లో నాలుగు అభిషేకాలు

మహాశివునికి.. ఆ సదాశివునికి.. ఆ పార్వతీపతికి రాత్రి మొదటి జాములో క్షీరంతో అభిషేకం చేయాలి. ఆపై నైవేద్యంగా పులగాన్ని సమర్పించాలి. ఇక రెండవ జాములో పెరుగుతో అభిషేకించి తియ్యని మధురమైన సుగంధ సువాసనలు కలిగిన పాయసాన్ని సమర్పించాలి. అలాగే మూడో జాములో నెయ్యితో అభిషేకించాలి. మారేడు దళాలతో పూజ చేయాలి.

నైవేద్యంగా నువ్వులతో చేసిన నైవేద్యాన్ని సమర్పించాలి. నాలుగో జామున తేనెతో అభిషేకించి తెల్లటి అన్నమును నైవేద్యంగా సమర్పించాలి అభిషేక ప్రియునికి. నాలుగు జాముల్లో చేసే ఈ అభిషేకాల సమయంలో నాలుగు వేదాల మంత్రాలను చదువుతూ చేయాలి. అలా చేస్తే పూజాది అభిషేకాలను దర్శించటం అంటే సాక్షాత్తు శ్రీపరమశివుణ్ణి దర్శించటమే.

## తదియనాడు పార్వతీదేవికి కుంకుమ పూజ చేయిస్తే స్త్రీలకు అఖండ సౌభాగ్యసిద్ధి.

## సోమవారానికి ఎందుకంత ప్రాధాన్యం?

సోమ అనగా చంద్రుడు. మహాశివుని సిగలో వెలిగే చంద్రుని వారం సోమవారం. వారాల్లో సోమవారానికి చంద్రుడు అధిపతి. ఆ రోజు దేవతలలో ప్రథముడైన అగ్ని నక్షత్రాలలో మొదటిదైన కృత్తికకు అధిపతిగా ఉండటం, చంద్రుడు ఆ నక్షత్రాన్ని ఆవహించటం చేత సోమవారానికి మహా విశిష్టత కలిగింది. అన్నింటికీ మించి మహాశివునికి సోమవారం అంటే ప్రీతికరమైనది. ఇక కార్తీక మాస సోమవార ఫలితమునూ, పుణ్యమునూ గూర్చి చెప్పుట ఎవ్వరి తరము.

## పంచభూత లింగాలు

శ్రీకాళహస్తిలో వాయులింగం, జంబుకేశ్వరంలో జలలింగం, కాంచీపురంలో పృధ్వీలింగం, చిదంబరంలో ఆకాశలింగం, అరుణాచలంలో అగ్నిలింగం... ఇవే పంచభూత లింగాలు.

## గుమ్మంపైన శివకుటుంబం

గృహము ప్రధాన ద్వారం పైన శివకుటుంబం ఉన్న పటాన్ని తగిలిస్తే ఎలాంటి గ్రహ, దిష్టి దోషాలు ఇంట్లోకి ప్రవేశింపలేవు. మహా ఆకలితో మీ గృహం దిశగా వచ్చే దుష్టశక్తులుకూడా, ఇంటిముందు వేసిన బియ్యపు పిండి ముగ్గుతో సరిపెట్టుకుని వెళ్ళిపోతాయి. ముగ్గు లేకపోతే గడపవద్దకు వస్తాయి. పసుపు కుంకుమలు రాసిన గడపని తాకలేక సకల దరిద్రాలనూ రూపుమాపే పసుపుని చూసి వెనక్కి మరలుతాయి. గుమ్మానికి పసుపు రాయకుండా వుంటే లోనికి ప్రవేశించటానికి ఆనందంగా కదులుతాయి. అప్పుడు ఆపేది ప్రధానద్వారం పైన వుంచిన శివకుటుంబమే. సకల దుష్టశక్తులు వచ్చిన దానికి రెట్టింపు వేగంతో పారిపోతాయి.

**శనిగ్రహదోషాలున్న వారు చతుర్దశి నాడు ఇనుము, నువ్వులు, పత్తి, మినుములు దానం చేయటం ద్వారా శనిగ్రహ దోషాలు సమసిపోతాయి.**

## తొలి ఏకాదశి

తొలి ఏకాదశి పర్వదినాన మహాశివునికి అభిషేకాలు చేయటం ద్వారా సకల పాపాలు పోవటంతో పాటు అష్టైశ్వరాలు సిద్ధిస్తాయి. అందుకే పురాతన కాలం నుంచి తొలి ఏకాదశినాడు శివునికి క్షీరాభిషేకం చేయిస్తారు.

## భార్యకి చెప్పే చెయ్యాలన్నది శివుని ఆకాంక్ష

క్షీరసాగర మథనంలో హాలాహలం జన్మించినప్పుడు లోకాలన్నీ భయభీతులతో వణికిపోతున్నప్పుడు ఆ మహా గరళాన్ని భరించగలిగేది శివుడేనని తలచి దేవతలు కైలాసానికి వెళ్ళి ప్రార్థిస్తారు. అప్పుడు మహేశ్వరుడు తన అర్థాంగి పార్వతీదేవిని అడుగుతాడు. అప్పుడా హిమవంతుని పుత్రి ఇలా చెబుతుంది.

'లోకహితం కోసం మహా కార్యం చేస్తున్నారు. అది ఎంతటి విపరీత పరిణామాలు సృష్టించకుండా నా భార్య ధర్మంతో మీకు తోడై నాలుస్తాను' అని అంటుంది.

దానితో అర్థనారీశ్వరుడు గరళాన్ని గొంతులో వుంచుకుని గరళకంఠుడయ్యాడు. ప్రతీకార్యం భార్యకి చెప్పి చేస్తే అదెంతటి ప్రమాదకారి అయినా హితమునూ, కీర్తినీ ఇస్తుందని పరమశివుడు దేవతలకి చెప్పాడు.

## ఏ లింగాన్ని పూజిస్తే ఏమి ఫలం

పాదరసంతో చేసిన పారద లింగారాధన వల్ల ఆదిభిక్షువు సకల ఐశ్వర్యాలు కలగచేస్తాడని లింగపురాణం శెలవిస్తోంది. అలాగే ఆరోగ్యం కావాలనుకున్నవారు పటిక బెల్లంతో చేసిన సితాఖండ లింగాన్నీ, అధికారం కోసం పుష్పలింగాన్నీ పూజించాలి.

మన దేశంలోని హరిద్వార్‌లోనూ, మన రాష్ట్రం నిజామాబాద్ దగ్గరిలోనూ ఈ పారద శివలింగ దేవాలయాలున్నాయి.

ఏ పరిస్థితిలోనూ తెలిసిగాని, తెలియకగాని సంపెంగలతో, మొగలిపూవులతో లింగారాధన చేయకూడదు. మొగలిపువ్వు దొంగ సాక్ష్యం చెబితే, సంపెంగ సాక్ష్యం చెబుతానని చెప్పి సీతమ్మ ముందు మౌనంగా వుంది. కాన రెండూ నిషిద్ధమే.

## కొబ్బరికాయ కొడితే విఘ్నాలు రావు

లోకకళ్యాణం కోసం పరమశివుడు తామ్ర, లోహ, సువర్ణ నగరాల్లో నివశిస్తున్న ముగ్గురు రాక్షసులను సంహరించ పూనుకుంటాడు. అన్నీ విఘ్నాలే ఎదురవ్వటంతో ఆటంకాలకు నివారణోపాయం అడుగుతాడు విఘ్నేశ్వరుడ్ని. అప్పుడు వినాయకుడు ఆ రాక్షసుల వల్ల బాధలు పడుతున్నవారు శివునికి శిరస్సును అర్పిస్తే వారి బాధలు తొలగుతాయని చెబుతాడు. దాంతో ఆ నగరవాసులు (శిరస్సుకు ప్రతిగా) నారికేళం అనగా మూడుకళ్ళున్న కొబ్బరికాయను కొట్టి త్రినేత్రుడికి ఆటంకం లేకుండా చేస్తారు. అప్పట్నించే నారికేళానికి అంత పూజ్యత వచ్చింది. కొబ్బరికాయ కొడితే భగవంతుడికి శిరస్సు అప్పగించినట్టే. ఆ ఫలం వల్ల ఏ కార్యానికైనా ఎలాంటి విఘ్నాలు రావు.

**ప్రదోషకాల పూజ అనగా సాయంత్రం సదాశివునికి... ఆ మల్లన్నకి పూజ చేయిస్తే ఆకస్మికంగా వచ్చిన అడ్డంకులన్నీ తొలిగిపోతాయి. శత్రునాశనం జరుగుతుంది.**

## నిజమైన నవరత్నాలు ఎంతటి ఫలాన్నిస్తాయి

మానవుని శరీరంలోని తొమ్మిది ధాతువుల శక్తి పెరగటానికి రక్తానికి పగడమూ, ఎముకలకి ముత్యాలూ, మాంసానికి పుష్యరాగాలూ, శిరోజాలకి నీలాలూ, క్రొవ్వుకి వైఢూర్యాలూ, బలానికి గోమేధికమూ, వీర్యమునకు కెంపూ, వెన్నుపూసకి వజ్రమూ, గోళ్ళకి పచ్చ. అవీ నిజమైనవి ధరిస్తేనే ఆయా ఫలాలు. కానీ అవి కొనేంత శక్తి కోట్ల కొలది ధనమున్న వారికి మాత్రమే సాధ్యం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Siva+Abhishekalu+Poojalu+Dhupamulu**

* * *